సిరిసిల్లలో పరిణామాలకు కేకే బాధ్యత వహించాలి

- బీఆర్ఎస్ సీనియర్ నేత మాట్ల మధు

మాట్లాడుతున్న మాట్ల మధు

సిరిసిల్ల రూరల్, మార్చి 10 : సిరిసిల్ల నియోజకవర్గంలో గత వారం రోజుల నుంచి జరుగుతున్న పరిణామాలకు కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందని, తనపై చేసిన ఆరోపణలను నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని బీఆర్ఎస్ సీనియర్ నేత, సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు స్పష్టం చేశారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జలగం ప్రవీణ్, కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలపై తీవ్రంగా ఖండించారు. సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కేటీఆర్‌పై కేకే మహేందర్‌రెడ్డి నోరు పారేసుకోవడం వల్ల తాము స్పందించిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. కేటీఆర్, కేసీఆర్‌లను ఇష్టారీతిగా పరుష పదజాలంతో వ్యాఖ్యానించడాన్ని తాము స్పందించి ఖండించామన్నారు. తంగళ్లపల్లి మండలం, సిరిసిల్ల కాంగ్రెస్ నేతలు తనపై విచక్షణారహితంగా, అడ్డగోలుగా మాట్లాడి వ్యక్తిగతంగా దూషించారని పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా ఫోన్లు చేయిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. అయినా ప్రజాస్వామ్యబద్ధంగానే మాట్లాడానని, తనపై వ్యక్తిగతంగా ఆరోపణలు చేస్తే, తాను కూడా దీటుగా స్పందించానన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత దూషణలు మానుకుని సబ్జెక్ట్‌పై మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ గురించి అందరికీ తెలిసిందేనన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తన చేష్టలు ప్రవర్తనతో తంగళ్లపల్లి పేరును చెడగొడుతున్నాడన్నారు. ఇవి ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో జవాబిస్తారన్నారు. ఈరోజు కూడా తనపై అసత్య ఆరోపణలు చేయడంతోనే ప్రెస్‌మీట్ పెట్టాననన్నారు. కాంగ్రెస్ నేతలు డబ్బులు ఇచ్చినట్లుగా ఆరోపణలు చేశారని, ఈ ఆరోపణలను నిరూపించాలని లేకపోతే మా గ్రామంలో గ్రామస్తులకు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలని హెచ్చరించారు. బ్లాక్‌మెయిలింగ్ చర్యలు మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామన్నారు. కేకే మహేందర్‌రెడ్డి అని తన అనుచరులకు నేర్పే సంస్కృతి ఇదేనా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అందరిదని, అన్ని కులాలకు అండగా నిలిచిందన్నారు. మా నాయకుడు కేటీఆర్ అని ఆయన శిష్యుడుగా ఆయన మార్గదర్శనంలో ముందుకు సాగుతున్నామన్నారు. తాను ఒకే స్టంట్ మీద ఉన్నానని పార్టీలు మారలేదని పేర్కొన్నారు. తమ గ్రామం నాకు దేవాలయంలాంటిదని బతికున్నన్ని రోజులు గ్రామానికి సేవ చేసుకుంటానని చెప్పారు. అంతకుముందు బీఆర్ఎస్ నేత సిలివేరి చిరంజీవి మాట్లాడుతూ, మచ్చ లేని నాయకుడు మాట్ల మధు అని ఆయనపై ఆరోపణలు అవాస్తవమని ఖండించారు. సమావేశంలో బండి జగన్, కడారి నవీన్‌రెడ్డి, గుండు ప్రేమ్‌కుమార్, అమర్‌రావు, కొమురయ్య, కృష్ణ, ముత్యంరెడ్డి, శ్రీకాంత్‌రావు, నరేశ్, జీవన్, తిరుపతి, లింగం, రమేశ్, మహేశ్, అప్రోజ్, అబూబకర్, నర్సింలు, రవి శేఖర్, నరేశ్ ఉన్నారు.

ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మొత్తం 153 దరఖాస్తుల స్వీకరణ

ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, మార్చి 10 : ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. ప్రజావాణికి మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో సిరిసిల్ల ఇన్‌చార్జి ఆర్డీవో ఆర్‌వీ రాధాభాయ్, డీఆర్డీవో శేషాద్రి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూమి ఇచ్చినా బాగోగులు చూస్తలేరు

ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన వృద్ధురాలు సంధి మల్లమ్మ తన కుమార్తెలు కట్ట అంజలి, ఎర్రం వసంత తన బాగోగులు చూడడం లేదని కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది.

దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలి

బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన అనుముల మల్లయ్య తనకు దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని ప్రజావాణికి వచ్చి కలెక్టర్‌ను కోరాడు. తనతోపాటు తన భార్య అనుముల లక్ష్మికి రెండు కాళ్లకు మెంజెరు ఉన్నందున ఇద్దరికి దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని వేడుకున్నాడు. పేద కుటుంబమని, పిల్లలు ఎవరూ లేరని ఇద్దరికీ పెన్షన్ ఇప్పించాలని కోరాడు.

దోమలు, మురుగుతో ఇబ్బందులు

సిరిసిల్ల పట్టణం సంజీవయ్యనగర్ 26వ వార్డు ప్రజలు దోమలు, మురుగు కాలువల దుర్వాసనతో బాధలు అనుభవిస్తున్నారని ఎస్సీ డిపార్ట్‌మెంట్ జాయింట్ కన్వీనర్ మేకల కమలాకర్ కలెక్టర్‌ను కలిసి కోరాడు. జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సిరిసిల్ల సంజీవయ్యనగర్ 26వ వార్డు సమయం ముగిసినందున నూతన కమిటీ ఏర్పాటు చేయాలని కోరాడు.

వీటీడీఏలో అధికారిని తొలగించాలి

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీలో ఉన్న అధికారిని తొలగించాలని కలెక్టర్‌ను కలిసి నాగుల శ్రీనివాస్ ఫిర్యాదు చేశాడు.

అట్రాసిటీ కేసుల్లో పరిహారం పంపిణీ

కలెక్టరేట్, మార్చి 10 : జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల కింద నష్ట పరిహారం పంపిణీ చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని ఆయా మండలాల్లో నమోదైన ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసుల ఆధారంగా మొత్తం 46 మందికి రూ.36,87,500 పరిహారం వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం ప్రకారం ముస్తాబాద్ మండలంలో 3, కోనరావుపేట మండలంలో 6, వేములవాడ అర్బన్, రూరల్ మండలంలో 12, సిరిసిల్ల మండలంలో 5, చందుర్తి మండలంలో 3, బోయినపల్లి మండలంలో 4, తంగళ్లపల్లి మండలంలో 5, గంభీరావుపేట మండలంలో 2, ఎల్లారెడ్డిపేట మండలంలో 2, ఇల్లంతకుంట మండలంలో 3, జగిత్యాల జిల్లాలో ఒకరికి పరిహారం పంపిణీ చేసినట్లు కలెక్టర్ ప్రకటనలో వివరించారు.

ఎస్పీని కలిసిన బీఆర్ఎస్ నేతలు

ఎస్పీని కలిసిన సిరిసిల్ల బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్/ముస్తాబాద్, మార్చి 20: జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన ఎస్పీ మహేశ్ బాబాసాహెబ్ గిటేను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, మున్నూరుకాపు సంఘం పట్టణాధ్యక్షుడు ఒజ్జల అగ్గిరాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు న్యాలకొండ రాఘవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రేమ్‌రెడ్డి, దేవేందర్ ఉన్నారు.

విద్యార్థులకు బుక్స్, షూస్ వితరణ

గుండారంలో విద్యార్థులకు బుక్స్, షూస్‌ను అందిస్తున్న శంకర్‌నాయక్

ఎల్లారెడ్డిపేట, మార్చి 10: గుండారంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ భూక్యా శంకర్‌నాయక్ బుక్స్,షూస్ వితరణ చేశారు. సోమవారం శంకర్‌నాయక్ హెల్పింగ్ హ్యాండ్స్ పక్షాన రూ.25వేల విలువైన నోట్ పుస్తకాలు, షూస్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇక్కడ భూక్యా రాజ్‌కుమార్, గణేశ్, పసుల భాస్కర్, తదితరులున్నారు.

బీసీ సాధికారిత సంఘం బలోపేతానికి కమిటీలు

- ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాలాస నరేందర్



సిరిసిల్ల టౌన్ యూత్ కమిటీ అధ్యక్షుడిగా అన్నారం వేణుగోపాల్‌కు నియామక పత్రం అందిస్తున్న ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేందర్

సిరిసిల్ల టౌన్, మార్చి 10: బీసీ సాధికారిత సంఘాన్ని బలోపేతం చేయడంలో భాగంగా పూర్తిస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాలాస నరేందర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘాన్ని బలోపేతం చేయడంలో కమిటీల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి నూతన కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జనాభా దామాషా ప్రకారం చట్టపరమైన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అనుబంధ సంఘాలను బలోపేతం చేయడంలో భాగంగానే సిరిసిల్లలో పట్టణ కమిటీతోపాటు యువజన, మహిళా విభాగాల కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాబోవు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వం కులగణన కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గాజుల బాలయ్య, బొప్ప దేవయ్య, తీగల శేఖర్‌గౌడ్, గుజ్జె తార, పత్తిపాక పద్మ, ఆడెపు చంద్రకళ, వంకాయల కార్తీక్, గుజ్జె శివరాం, దండు శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s. Shriram Finance Ltd, Siricilla Branch,** Dist. Rajanna Siricilla agreed to accord Loan to Puli Vishnuvardhan S/o. Kanaka Chandram, Aged :24 Yrs, Occ: Business. R/o H.No. 4-38, Shatrajpalli, Vemulawada Town & Mandal, Rajanna Sircilla Dist (Borrower / Property holder) mortigage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Open Plot No 74B, Area: 200 Sq.yds, Eql to (168.0) Bearing survey No.s: 84 ఆ & 84/ఆ/A, Situated at Tettakunta. V/o. Vemulawada M/o.Rajanna Sircilla Dist.
Bounded by :
North: Open Plot No. 86B of T.Lavanya & 72B of M.Venktesham.
South: 40'-00'' Feet wide Road.
East: Open plot No. 73B of S. Rathnakar
West: Open plot No. 85 B of T. Lavanya

Sd/- **R. JAGADISHWER RAO,** ADVOCATE
Nizamabad. Cell: 9848094409

జిల్లా పంచాయతీ అధికారిగా షర్ఫొద్దీన్

కలెక్టరేట్, మార్చి 10 : జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో)గా షర్ఫొద్దీన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు జిల్లా పంచాయతీ అధికారుల బదిలీ, డివిజనల్ పంచాయతీ అధికారులకు జిల్లా పంచాయతీ అధికారిగా తిరిగి నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో హన్మకొండ జిల్లా పరకాల డివిజనల్ పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న షర్ఫొద్దీన్ రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారిగా తిరిగి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను శుక్రవారం కలిసి విధుల్లో చేరారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఇల్లంతకుంటరూరల్, మార్చి 10 : పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన ల్యాగల రాజయ్య, శీలం రజినీకాంత్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ జితేందర్‌గౌడ్, కుమార్‌యాదవ్, శ్రీనివాస్, భాగయ్య, రమేశ్, నర్సయ్య, రాజు, తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ఎల్లారెడ్డిపేట, మార్చి 10: రాజన్నపేటకు చెందిన శివరాత్రి రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎన్ఆర్ఐ సరేశ్‌నాయక్ అతని మిత్రుల ద్వారా నగదు సాయం అందించాడు. సోమవారం రవి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు అందించాడు. ఇక్కడ సాయి కుమార్‌నాయక్, నవీన్‌నాయక్, సురరేశ్‌నాయక్, వినోద్‌నాయక్, శివరాత్రి శంకర్, రాజునాయక్ ఉన్నారు.

రెండిళ్లలో చోరీలు

వేములవాడ రూరల్, మార్చి 10 : వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో రెండిళ్లల్లో చోరీ జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన మంద శ్రీనివాస్, ముష్కం సత్తయ్య ఆదివారం ఇంట్లో లేకపోవడంతో ఇదే అదనుగా భావించిన దొంగలు ఇంట్లో చోరీకి పాల్పడారు. శ్రీనివాస్ ఇంట్లో తులం బంగారం పోగా, సత్తయ్య ఇంట్లో ఏమిపోలేదని పేర్కొన్నారు. దీనిపై వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి విచారణ చేపట్టారు.

బైక్‌లు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

కోనరావుపేట, మార్చి 10: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఎగ్లాస్‌పూర్ గ్రామానికి చెందిన గుంట మల్లయ్య తన ద్విచక్ర వాహనంపై కోనరావుపేట వైపు వస్తున్నాడు. ఇదే క్రమంలో వీర్నపల్లి గ్రామానికి చెందిన యువకుడు దర్శనాల కర్ణాకర్ యువకుడు తన ద్విచక్ర వాహనంపై కోనరావుపేట నుంచి వీర్నపల్లి వెళ్తున్నాడు. మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈఘటనలో మల్లయ్యకు కాలు విరుగగా, కర్ణాకర్ తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు సిరిసిల్ల ఏరియా దవాఖానకు చికిత్స నిమిత్తం తరలించారు. పరీక్షించిన వైద్యులు కర్ణాకర్ పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ దవాఖానకు తరలించారు.

గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట, మార్చి 10: మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాపిండ్ల చంద్రయ్యగౌడ్, ఉపాధ్యక్షుడిగా వెంగలి ఎల్లయ్యగౌడ్, కోశాధికారిగా దొంతరవేణి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా విక్కుర్తి మధూకర్ గౌడ్, కార్యదర్శిగా గొల్లపల్లి నాగరాజు గౌడ్ ఎన్నికయ్యారు.

పోతుగల్ మార్కెట్ సర్వసభ్య సమావేశం

ముస్తాబాద్, మార్చి 10 : మండలంలోని పోతుగల్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెర్‌పర్సన్ మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ కమిటీని రైతులకు అనుగుణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని చైర్‌పర్సన్ తలారి రాణి నర్సయ్య పేర్కొన్నారు. సభ్యుల సహకారంతో యార్డును రైతులకు అనుగుణంగా మార్చడం కోసం ప్రణాళికలు చేస్తున్నామన్నారు. సమావేశంలో కార్యదర్శి హరినాథ్ పలు తీర్మానాలను సమావేశం ముందు పెట్టగా సభ్యులు ఆమోదించారు. ఇక్కడ వైస్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్లు రాగం కొమురయ్య, క్యారం రాజు, బొప్ప మారుపాక శంకర్, బద్దిపడగె ప్రతాప్ రెడ్డి, నల్ల బుచ్చయ్య, సుద్దాల రాజయ్య, కదిరి సతయ్య గౌడ్, సారగొండ రాములు, కుంబాల యాదగిరిరెడ్డి, లకావత్ మున్న, కార్యదర్శి హరినాథ్ సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి

వేములవాడ/చందుర్తి, మార్చి 10: కవయిత్రి సావిత్రీబాయి పూలేకు పాఠశాలల విద్యార్థులు ఘన నివాళులర్పించారు. జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో సోమవారం సావిత్రీ బాయి పూలే వర్ధంతి నిర్వహించారు. నిమ్నవర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని పలువురు కొనియాడారు. కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ,కట్కూరి ముఖేశ్, విద్యార్థులు, తదితరులున్నారు.

అడుగంటిన జలం.. ఎండుతున్న పొలం

ఎండిపోతున్న తన ఎకరం వరి చేనులో రైతు శాత్రవేణి నారాయణ

గంభీరావుపేట మండలం గజసింగవరంలోని బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో 40 మంది రైతుల 25 ఎకరాల వరి పొలాలు ఎండిపోతున్నాయి. గ్రామ శివారులోని మల్లేశంగుట్ట ప్రాంతంలో రైతులు సుమారు 100 ఎకరాల్లో బోర్ల కింద యాసంగి వరి పంట సాగు చేశారు. ప్రతి రైతుకు సంబంధించిన బోర్లలో భూగర్భ జలాలు అడుగంటడంతో పొట్ట దశకు చేరిన చేన్లు 25 శాతం మేర పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఇన్ని ఎకరాల్లో ఎన్నడూ ఎండిపోలేదని గుర్తు చేసుకుంటున్నారు. -గంభీరావుపేట, మార్చి 10

ఉచిత గుండె వైద్య శిబిరం

వేములవాడ రూరల్, మార్చి 10 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లిలోని బొజ్జపల్లిలో కరీంనగర్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొజ్జపల్లి ముదిరాజ్ కులస్తులు ప్రత్యేక చొరవతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ పేర్కొన్నారు. దాదాపు 150 మందికి బీపీ, షుగర్, ఈసీజీ మొదలగు పరీక్షలు నిర్వహించారు. ఇక్కడ ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి రాము, జిల్లా కార్యదర్శి పరశురాములు, శేఖర్, కర్ణాకర్, శ్రీకాంత్, లక్ష్మీరాజం ఉన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

వేములవాడ రూరల్, మార్చి 10 : వేములవాడ భవిత కేంద్రంలోని దివ్యాంగులకు భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఉపకరణాలు పంపిణీ చేశామని ఐఈఆర్‌టీ జయలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వేములవాడ భవిత కేంద్రంలోని 18 మంది దివ్యాంగులకు వివిధ రకాల ఉపకరణాలు వచ్చాయన్నారు. ఉపకరణాలు అందజేసిన భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ

ముస్తాబాద్, మార్చి 10 : స్వరాష్ట్ర సాధనకు పోరాడిన వీరయోధుల విగ్రహాలు గ్రామాల్లో ఏర్పాటు చేయడం సంతోషనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని గూడెంలో సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాలకు ఆయా సంఘాల నాయకులు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఇక్కడ గౌడ సంఘం నాయకులు కురుమ సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులున్నారు.

ప్రమాదంలో యువకుడికి గాయాలు

రుద్రంగి, మార్చి 10: మండల కేంద్రంలోని మానాల క్రాస్‌రోడ్ వద్ద సోమవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రుద్రంగి మండలం గైదిగుట్టతండాకు చెందిన శ్రీకాంత్(27) రుద్రంగి నుంచి మానాలకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా మానాల క్రాస్ రోడ్ వద్ద అదుపుతప్పి కిందపడ్డానని తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శ్రీకాంత్‌ను అంబులెన్స్‌లో వేములవాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

బీసీ కులగణనతో బలహీనవర్గాలకు ఎమ్మెల్సీ సీట్లు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ/ వేములవాడ టౌన్, మార్చి 10: రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగనతో అన్ని పార్టీల నాయకత్వాలు ద్వారా బలహీనవర్గాలకు ఎమ్మెల్సీ సీట్లను కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ భవన ప్రారంభోత్సవ పూజకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి ఆయన హాజరై మాట్లాడారు. బీసీలందరూ ఐక్యమత్యంగా ఉండి 42శాతం రిజర్వేషన్లతో పాటు, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయాల్లోనూ ఎదగాలని ఆయన కోరారు. అలాగే, రాజన్న ఆలయంలో మంత్రి కోడెమొక్కు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, రాజన్నను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ దర్శించుకున్నారు.

తప్పిపోయిన బాలికను అప్పగించిన పోలీసులు

వేములవాడ, మార్చి 10: వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన బాలిక సోమవారం తప్పిపోగా భక్తులు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. సామాజిక మాధ్యమాల ద్వారా బాలిక తప్పిపోయిన విషయాన్ని పోలీసులు ప్రచారం చేయగా కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం అన్నారం గ్రామానికి చెందిన మెగావత్ రాజు పట్టణ పోలీస్ స్టేషన్ చేరుకొని బాలికను గుర్తించారు. దీంతో తప్పిపోయిన బాలిక అశ్విని తండ్రి రాజుకు హెడ్ కానిస్టేబుల్ లత అప్పగించారు. వేములవాడ లాంటి పుణ్యక్షేత్ర పట్టణానికి వచ్చిన సందర్భంలో తల్లిదండ్రులు చిన్నారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

బాల్య మిత్రుడి కుటుంబానికి చేయూత

కోనరావుపేట, మార్చి 10: మండలంలోని నాగారం గ్రామానికి చెందిన యువకుడు దూస వెంకటేశ్ మూడు నెలల క్రితం అప్పులబాధతో ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబ సభ్యులకు చిన్ననాటి స్నేహితులు చేయూతనందించారు. వెంకటేశ్‌తో 2005-06వ సంవత్సరంలో పదో తరగతి చదివిన మిత్రులు, గౌరీ పుత్ర యూత్ సభ్యులు రూ.40వేలు అందించి, మృతుడి ఇద్దరి కూతుళ్ల పేరుమీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. దీంతో గ్రామస్తులు వారిని అభినందించారు.

పల్లె దవాఖానలోనే పూర్తిస్థాయి వైద్య సేవలు

ఇల్లంతకుంట, మార్చి 10 : మండల కేంద్రంలోని పల్లె దవాఖానలోనే పూర్తిస్థాయి వైద్య సేవలు అందుతాయని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత స్పష్టం చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పల్లె దవాఖానకు మార్చామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థలో ఉందని నూతన దవాఖాన నిర్మాణమయ్యే వరకు పల్లె దవాఖానలోనే వైద్య సేవలు అందుతాయన్నారు. పల్లె దవాఖానను జిల్లా వైద్యాదికారి చేతుల మీదుగా రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. మండల ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు సంపత్‌కుమార్, జీవన జ్యోతి, సూపర్‌వైజర్లు రమణ ప్రసాద్‌తోపాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

డప్పులతో ఎమ్మార్పీఎస్ నేతల నిరసన

మండల కేంద్రంలో డప్పులతో నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నేతలు

గంభీరావుపేట, మార్చి 10: మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నేతలు రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ డప్పులతో నిరసన తెలిపారు. మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగాల్లో రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను తగ్గిస్తున్నదని డప్పులు కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఇక్కడ మండలాధ్యక్షుడు తిరుపతి, నేతలు పరశురాములు, సందీప్, జోగు జగన్, చింతల సంజీవ్, జీవన్, మధు, రాజు తదితరులున్నారు.

బీడీ కార్మికులకు రూ.4వేల పెన్షనివ్వాలి

బోయినపల్లి మండలం రత్నంపేట పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

బోయినపల్లి, (వేములవాడ) మార్చి 10: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా